Crime Mirror
QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
13-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 62

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## కోస్తా పల్లెల్లో సంక్రాంతి కోలాహలం



- కోడి పందేలకు బరులు సిద్ధం
- పేకాట, గుండాటలు కూడా
- పల్లెలు దాటి పట్టణాలకు పందేలు
- విజయవాడ నగరానికి చేరిన సంస్కృతి
- గెలిచిన వారికి భారీ కానుకలు కూడా
- బుల్లెట్లు, జీపుల వంటి వాహనాలు
- తెలంగాణ సహా పలు రాష్ట్రాల నుంచి
- నోట్ల కట్టలతో పందెంరాయుళ్లు సై

తెలుగు లోగిళ్లు సంక్రాంతి సొబగును సంతరించుకున్నాయి. సోమవారం భోగితో ప్రారంభమయ్యే మూడు రోజుల అతి పెద్ద పండుగ అందరినీ మురిపించనుంది. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు పెట్టపీట వేస్తూ పల్లెల్లో సంక్రాంతి సంబరాలు మిన్నంటనున్నాయి. ఇదే సమయంలో సంక్రాంతి సంబరాల్లో భాగమైన కోడి పందేలు కూడా భారీ ఎత్తున జరగనున్నాయి. వీటితోపాటు గుండాట, లోన బయట, పేకాటలు కూడా పందెంరాయుళ్లను ఖుషీ చేయనున్నాయి. మందు-విందు-చిందు వంటి ప్రత్యేక ఏర్పాట్లతో కోస్తా సహా పలు జిల్లాల్లో కోడి పందేల బరులు ఈ దఫా భారీ ఎత్తున ఏర్పాటు చేశారు.

2లో

## విద్యార్థి రాజకీయాలు చారిత్రక అవసరం

### సైద్ధాంతిక భావజాలం లేనందునే ఫిరాయింపులు
### యూనివర్శిటీలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నాం



- ఎవరు సలహాలిచ్చినా స్వీకరించేందుకు సిద్ధం
- విద్యాసాగర్‌రావు సహకారం రాష్ట్రానికి అవసరం
- కేంద్ర మంత్రులు సహకరించాలి: సీఎం రేవంత్
- హైడ్రా.. అభినందనీయం: విద్యాసాగర్‌రావు
- విద్యాసాగర్‌రావు స్వీయచరిత్ర 'ఉనిక' ఆవిష్కరణ

హైదరాబాద్: విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల రాజకీయాలు చారిత్రక అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో సైద్ధాంతిక భావజాలం ఉన్నవారు లేకపోవడం వల్లే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంతపరంగా రాణించిన వారుంటే.. ప్రజాప్రతినిధులుగా అధికారంలో ఉన్నా, లేకపోయినా.. నమ్మిన సిద్ధాంతం కోసం దశాబ్దాలపాటు జీవితాలను త్యాగం చేస్తారని తెలిపారు. ప్రజా సమస్యలపై విద్యార్థి సంఘాలు పోరాటాలు చేయడం వల్లనే చైతన్యం వస్తుందని, ఆయా సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పోరాటం కంటే.. ఓయూ, కేయూ విద్యార్థులు ముం దుండి ఉద్యమించడం వల్లనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. అలాంటి విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు.

## ఎలాగైనా వెళ్లాల్సిందే

### గూడూరు టోల్‌ప్లాజా వద్ద బారులుదీరిన వాహనాలు
### ఆదివారం కూడా భారీగా తరలిన జనం
### పండుగకు ఇప్పటికే 30 లక్షల మందికి పైగా సొంతూళ్లకు..!




హైదరాబాద్: సంక్రాంతి పండుగ వేళ...ప్రయాణాలు సాగుతూనే ఉన్నాయి. ఆదివారం కూడా మహానగరం పల్లెబాట పట్టింది. వారం రోజులుగా సుమారు 30 లక్షల మందికి పైగా నగరవాసులు సొంత ఊళ్లకు వెళ్లినట్టు అంచనా.

## స్వచ్ఛ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

- నేడు దీపం-2 కింద ఏటా 3 ఉచిత సిలిండర్లు
- గోదావరి బేసిన్‌లో గ్యాస్‌ను రాష్ట్రంలో ఉపయోగించుకునేందుకు సహకారం
- ఈ రంగంపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం
- పన్నులు 24 శాతానికి పెంపు
- దీంతో వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయిన కంపెనీలు
- మేమొచ్చాక పన్నులను 5 శాతానికి తగ్గించాం
- పెట్టుబడిదారులకు స్నేహపూర్వక వాతావరణం

### 1995-96లో మేమే దీపం కనెక్షన్లు ఇచ్చాం



తిరుపతి: కాలుష్య రహిత ఇంధన వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రాన్ని గ్రీన్ అండ్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆదివారం సాయంత్రం తిరుపతిలోని హెూటల్ తాజ్‌లో ఏజీ అండ్ పీ ప్రథమ్-థింక్ గ్యాస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతి?థిగా పాల్గొన్నారు.

2లో

## కూసుమంచిలో 'ఇందిరమ్మ' నమూనా ఇల్లు

### రాష్ట్రంలోనే మొదటి మోడల్ హౌస్ రెడీ
### నేడు ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



కూసుమంచి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భా గంగా ప్రభుత్వం మొదటి మోడల్ హౌస్‌ను సిద్ధం చేసింది. ప్రభుత్వం త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనుండగా లబ్ధిదారులకు రూ.5 లక్షలు చెల్లిస్తామని ప్రకటించించిన విషయం తెలిసిందే.

2లో



## నేటి నుంచే మహా కుంభమేళా!

### 45 రోజుల పాటు నిర్వహణ.. కోట్లాదిగా రానున్న భక్తులు
### విస్తృత ఏర్పాట్లు చేసిన యూపీ.. ఏఐ సాంకేతికతతో దిశా నిర్దేశం

## అగ్ర రాజ్యం.. అసాధ్యం కాదు

### మన యువత సామర్థ్యాలతో కచ్చితంగా ఎదుగుతాం: ప్రధాని

2లో



## మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్న మంటలు

# అగ్ర రాజ్యం.. అసాధ్యం కాదు

**మన యువత సామర్థ్యాలతో కచ్చితంగా ఎదుగుతాం: ప్రధాని**

న్యూఢిల్లీ: భారతీయ యువత శక్తిసామర్థ్యాలతో కచ్చితంగా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవిస్తుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. మనదేశం అగ్రరాజ్యంగా అభివృద్ధి చెందడం కష్టమని కొందరు అంటుంటారని.. కానీ అసాధ్యమైతే కాదని తేల్చిచెప్పారు. 'వికసిత్ భారత్' స్ఫూర్తితో ప్రతి అడుగు, విధానం, నిర్ణయం తీసుకుంటే.. భారత్‌ను ఎవరూ ఆపలేరని తెలిపారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని ఆదివారమిక్కడ నిర్వహించిన జాతీయ యువజనోత్సవంలో.. దేశం నలుమూలల నుంచీ వచ్చిన 'వికసిత్ భారత్ యువ నేతల చర్చ'ను ఆయన ప్రారంభించారు. ఏ దేశమైనా ముందుకు సాగడానికి భారీ లక్ష్యాలు పెట్టుకోవాలని, భారత్ ఇప్పుడదే చేస్తోందని ఈ సందర్భంగా అన్నారు. వివిధ రంగాల్లో నిర్దేశించుకున్న లక్ష్యాలను గడువు కంటే ముందే చేరుకుంటున్నామని చెప్పారు. "1930ల్లో దారుణ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడి అమెరికా అగ్రరాజ్యంగా మారింది. కనీస మౌలిక వసతులు కూడా లేని వెనుకబడిన దేశంగా ఉన్న సింగపూర్ ప్రఖ్యాత ఆర్థిక శక్తిగా ఆవిర్భవించింది. భారీ లక్ష్యాలను నిర్దేశించుకుని చిత్తశుద్ధితో వాటిని నెరవేర్చుకునేందుకు కృషిచేయాలని ఈ రెండు ఉదాహరణలు నొక్కిచెబుతున్నాయి. బహిరంగ మలవిసర్జన దేశంగా మారాం. కొవిడ్ వ్యాక్సిన్లు ఉత్పత్తి చేశాం. ప్రజలందరికీ అందించాం. వచ్చే దశాబ్దంలో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలని ఆశిస్తున్నాం. ఈ దిశగా పూర్తి అంకితభావంతో పనిచేస్తున్నాం. వచ్చే దశాబ్దంలో మన ఎకానమీ రూ.10 లక్షల కోట్లకు చేరుతుంది. 2047 వరకు ఈ పాతికేళ్లూ మన దేశానికి స్వర్ణయుగం (అమృతకాలం). మన యువత వికసిత్ భారత్ కల నెరవేరుస్తారని నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది' అని మోదీ తెలిపారు. యువతరంపై స్వామి వివేకానందకు చాలా నమ్మకం ఉండేదని.. అన్ని సమస్యలకూ వారే పరిష్కారాలు కనుక్కుంటారని చెప్పేవారని చెప్పారు. తనకు కూడా వారిపై నమ్మకం ఉందని అన్నారు. వివేకానందుడికి నివాళులర్పించారు.

**రిపబ్లిక్ డే ముఖ్య అతిథిగా సుబియాంతో**

ఈ నెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా ఇండొనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంతో హాజరుకానున్నారు. భారత్ నుంచి ఇండొనేషియా బ్రహ్మోస్ క్షిపణులు కొనుగోలు చేయనుందనే కథనాల నడుమ సుబియాంతో పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఒప్పందం విలువ 450 మిలియన్ డాలర్లుగా ఉండే అవకాశం ఉందని రక్షణశాఖ వర్గాల ద్వారా తెలిసింది. భారత పర్యటన ముగిసిన వెంటనే సుబియాంతో పాకిస్థాన్ వెళ్లాలనుకున్నారని, అయితే భారత్ అభ్యంతరం తెలపడంతో తన నిర్ణయాన్ని మార్చుకున్నారని సమాచారం. కాగా, అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరుకానున్నారు.

# కోస్తా పల్లెల్లో సంక్రాంతి కోలాహలం

(మొదటి పేజీ తరువాయి)

చిత్రం ఏంటంటే.. ఈ 'సంస్కృతి'లో తరతమ భేదాలు కానీ, రాజకీయ విభేదాలు కానీ లేకుండా అందరూ చేతులు కలపడమే!! ఉమ్మడి కృష్ణాజిల్లాలోని అంపాపురం బరిని రూ.3 కోట్లకు ఓ పార్టీ నాయకులు కొనుగోలు చేశారు. ఈ మొత్తాన్ని రాబట్టుకునేందుకు ఇక్కడ కోడిపందేలతో పాటు పేకాట, గుండాట, కోత ముక్కాట, లోనబయట నిర్వహణకు రంగం సిద్ధం చేశారు. మద్యం విక్రయాలకు ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం. ఎన్టీఆర్ జిల్లాలోని అంబాపురం, జక్కంపూడిలోని పాములకాల్వ ప్రాంతాల్లో బరులను ఏర్పాటు చేయడానికి ఇద్దరు ప్రజాప్రతినిధుల అనుచరులు సిద్ధమయ్యారు. తెలంగాణకు సరిహద్దు గ్రామాలుగా ఉన్న గరికిపాడు, బూదవాడ, తొర్రగుంటపాలెం, తిరుమలగిరి, జగ్గయ్యపేటలో బరులు సిద్ధం చేశారు. పెనుగంచిప్రోలు, కంచికచర్లలో హైటెక్ జూదం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. విజయవాడ నడిబొడ్డున ఉండే రామవరప్పాడులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నివాసం ఉండే ఖరీదైన గేటెడ్ కమ్యూనిటీ చెంతనే ఓ ప్రజాప్రతినిధి అనుచరులు కోడిపందేల బరులు ఏర్పాటు చేశారు. విజయవాడలోని పటమటలంకలో భోగి నుంచి కనుమ వరకు పందేలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్రాంతి పండుగ వేళ బాపట్ల జిల్లాలో ఏర్పాటు చేసిన బరుల్లో కోళ్లు కాళ్లు దువ్వుతున్నాయి. మరోవైపు గుట్టుచప్పుడు కాకుండా పేకాట నిర్వహిస్తున్నారు. కోడి పందేలు ఒక రోజు ముందే అంటే ఆదివారమే ప్రారంభమయ్యాయి. ఇక, పేకాట మాత్రం గడచిన రెండు రోజుల నుంచి రేపల్లె, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల పరిధిలో జోరుగా సాగుతోంది. రేపల్లె శివారులోని ఉప్పూడి పరిధిలో రాత్రి 7 గంటల నుంచి మొదలై తెల్లవారే వరకు పేకాట కొనసాగుతోంది. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన పందెం రాయుళ్లు బాపట్లలో తిష్ట వేశారు. రెండు రోజుల క్రితమే తీర ప్రాంత గ్రామాలకు వచ్చిన వాళ్లు కొంతమంది గుంటూరులోని లాడ్జిల్లో, మరికొంత మంది రేపల్లెలో బస చేశారు. ఒక్కో ఆటకు 5 లక్షల నుంచి పది లక్షల వరకు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది. పశ్చిమగోదావరిలో సంక్రాంతి జోష్ అంబరాన్ని తాకుతోంది. ఎన్నడూ లేనివిధంగా ఈసారి పల్లెలకు కుటుంబ సమేతంగా ఇతర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు విచ్చేశారు.

# మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్న మంటలు

- లాస్ ఏంజెలెస్‌లో ఆరని అగ్ని కీలలు
- కొనసాగుతున్న కార్చిచ్చు..
- 16కు చేరిన మృతుల సంఖ్య
- రూ.12.92 లక్షల కోట్లకుపైగా ఆస్తి నష్టం
- అదృశ్యమైన వారి కోసం అధికారుల గాలింపు చర్యలు



లాస్ ఏంజెలెస్: అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నగరంలో రగిలిన కార్చిచ్చు ఇళ్లు, చెట్లు, పుట్టలను కబళిస్తూ విలయతాండవం చేస్తోంది. అత్యంత ఖరీదైన గృహాలు బూడిద కుప్పలుగా మారిపోతున్నాయి. మనుషులతోపాటు పక్షులు, జంతువులు మంటల్లో పడి కాలిపోతున్నాయి. కార్చిచ్చులో మృతుల సంఖ్య 16కు చేరుకున్నట్లు స్థానిక అధికారులు ప్రకటించారు. ఈటాన్ ఫైర్‌లో 11 మంది, పసిఫిక్ పాలిసేడ్స్ ఫైర్‌లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. అగ్నికీలలు ఇప్పటికిప్పుడు ఆరిపోయే పరిస్థితి లేకపోవడంతో మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. కార్చిచ్చు మొదలైన తర్వాత కొందరు కనిపించకుండాపోయారు. వారి ఆచూకీ కోసం అధికారులు గాలింపు చర్యలు ప్రారంభించారు. బూడిద కుప్పల్లో అన్వేషిస్తున్నారు. ఇందుకోసం జాగిలాల సాయం తీసుకుంటున్నారు. మరోవైపు అదృశ్యమైన తమవారి కోసం బాధితులు అధికారులను సంప్రదిస్తున్నారు.

అధికారులు పాసాడెనాలో ఫ్యామిలీ అసిస్టెన్స్ సెంటర్ ఏర్పాటు చేశారు. కార్చిచ్చును అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది శ్రమిస్తున్నప్పటికీ మంటలు మరికొన్ని ప్రాంతాలకు వ్యాపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. జె.పాల్ గెట్టీ మ్యూజియం, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా వరకూ మంటలు చొచ్చుకొస్తున్నాయి. మంటలకు బలమైన ఈదురుగాలులు తోడవుతుండడంతో పరిస్థితి నియంత్రణలోకి రావడం లేదని అధికారులు చెప్పారు. ఆర్నాల్డ్ స్వార్జినెగ్గర్‌తోపాటు హాలీవుడ్ ప్రముఖులు నివాసం ఉండే మాండివిల్లే కాన్యాన్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంటలపై హెలికాప్టర్లతో నీటిని చల్లుతున్నారు. దట్టమైన పొగ అలుముకోవడం సహాయక చర్యలకు ఆటంకంగా మారుతోంది. అధిక జనాభాతో కిక్కిరిసి ఉండే హాలీవుడ్ హిల్స్, శాన్ ఫెర్నాండో వ్యాలీ వైపు మంటలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని అగ్నిమాపక శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

లాస్ ఏంజెలెస్‌లో 145 చదరపు కిలోమీటర్ల భూభాగం కార్చిచ్చు ప్రభావానికి గురయ్యింది. ఇది శాన్ ఫ్రాన్సిస్కో నగర విస్తీర్ణం కంటే అధికం. కార్చిచ్చు మంగళవారం తొలుత లాస్‌ఏంజెలెస్ ఉత్తర డౌన్‌టౌన్‌లో మొదలైంది. క్రమంగా విస్తరించింది. మరో నాలుగు చోట్ల కార్చిచ్చులు రగిలాయి. ఇప్పటిదాకా 12 వేలకుపైగా ఇళ్లు మంటల్లో కాలిపోయి బూడిదగా మారాయి. విలాసవంతమైన గృహాలు, అపార్టుమెంట్ భవనాలు, వ్యాపార కేంద్రాలు నామరూపాల్లేకుండా పోయాయి. వాటిలో విలువైన వస్తువులు, గృహోపకరణాలు అగ్నికీలల్లో మాడిపోయాయి. కార్చిచ్చుకు కచ్చితమైన కారణం ఏమిటన్నది ఇంకా ధ్రువీకరించలేదు. మొత్తానికి ఇది కనీవిని ఎరుగని భారీ నష్టమేనని చెప్పొచ్చు. ఇప్పటిదాకా 150 బిలియన్ డాలర్ల (రూ.12.92 లక్షల కోట్లు) మేర నష్టం వాటిలినట్లు అక్యూవెదర్ అనే ప్రైవేట్ సంస్థ అంచనా వేసింది.

**బాధితుల కోసం షెల్టర్లు**

వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలంటూ 1.50 లక్షల మందికి ఆదేశాలు జారీ చేశారు. నిరాశ్రయుల కోసం తొమ్మిది షెల్టర్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ 700 మందికిపైగా బాధితులు ఆశ్రయం పొందుతున్నారు. 1,354 ఫైర్ ఇంజన్లు, 84 హెలికాప్టర్లు నిర్విరామంగా పని చేస్తున్నారు. 14,000 వేల మంది అగ్నిమాపక సిబ్బంది విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు. మంటలు ఆర్పడానికి శ్రమిస్తున్నారు.

# విద్యార్థి రాజకీయాలు చారిత్రక అవసరం

అన్ని పార్టీలూ విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆదివారం తాజ్‌కృష్ణాలో జరిగిన ఓ కార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్.విద్యాసాగర్‌రావు స్వీయచరిత్ర 'ఉనిక' పుస్తకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఒకప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి రాజకీయాల్లో ఓవైపు జార్జిరెడ్డి, మరోవైపు సాగర్‌జీ (విద్యాసాగర్‌రావు) వంటివారు నమ్మిన సిద్ధాంతం కోసం గట్టిగా నిలబడ్డారని తెలిపారు. విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన భావజాలం ఉన్నవారు తక్కువగా ఉండడం, విద్యార్థి రాజకీయాల్లో చైతన్యం కోల్పోవడం వల్లనే ప్రజాప్రతినిధులు కావాలనుకుంటున్న వారు ఏ పార్టీ అయినా ఫరవాలేదని, తమకు పదవి ఉంటే చాలునని అనుకుంటున్న పరిస్థితులు నెలకొన్నాయని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. 'పార్టీ ఫిరాయింపులపై నేను మాట్లాడితే బాగోదేమో' అంటూ నే.. తనదైన శైలిలో పై వ్యాఖ్యలు చేశారు.

**మూడో తరం కనిపించడంలేదు..**

విద్యార్థి రాజకీయాల్లో మొదటి తరంలో బూర్గుల రామకృష్ణారావు, పీవీ నర్సింహారావు, మర్రి చెన్నారెడ్డి, రెండో తరంలో జైపాల్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, దత్తాత్రేయ వంటివారు రాణిస్తే.. మూడో తరంలో ఎవరూ కనిపించడం లేదని సీఎం రేవంత్ అన్నారు. యూనివర్సిటీలు ఉనికి కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయని, వాటికి పూర్వవైభవం కల్పించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపా రు. మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు ఉమ్మడి గవర్నర్‌గా బాధ్యతలను సమర్థంగా నిర్వహించిన విద్యాసాగర్‌రావు.. తెలంగాణ గౌరవాన్ని నిలబెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ఐదు దశాబ్దాలపాటు ప్రజా జీవితంలో ఎలాంటి ఆరోపణలు ఎదుర్కొనకపోవడం విద్యాసాగర్‌రావు గొప్పతనమని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరు సలహాలిచ్చినా తీసుకోవడానికి తనకు ఎలాంటి భేషజాలు లేవని, ముఖ్యంగా సాగర్‌జీ వంటి అనుభవజ్ఞుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్‌తోపాటు బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ వంటివారు సహకరించాలని కోరారు. జల్లికట్టు సమస్య వస్తే.. తమిళనాడులో అన్ని పార్టీలూ కేంద్రంతో పోరాటం చేసి సాధించుకున్నాయని, తెలంగాణ అభివృద్ధి విషయంలో కూడా అన్ని పార్టీలు ఒక్కటి కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సీహెచ్.విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేయడం, మూసీ పునరుజ్జీవం కోసం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రపంచదేశాల్లోని ముఖ్యనగరాలకు దీటుగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం ప్రశంసనీయమని పేర్కొన్నా రు.

విద్యాసాగర్‌రావు అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా పోటీ చేసినప్పుడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయనకు తానే బీ ఫాం ఇచ్చానని అన్నారు. ఎన్నో ఉన్నత పదవులకు ఆయన వన్నె తెచ్చారని ప్రశంసించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకావడం మంచి పరిణామమన్నారు. ఒడిసా గవర్నర్ హరిబాబు మాట్లాడుతూ.. గోదావరి, కృష్ణా జలాల సద్వినియోగం కోసం విద్యాసాగర్‌రావు విశేష కృషి చేశారన్నారు. రాష్ట్ర మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం కోసం విద్యాసాగర్‌రావు రాజీ పడకుండా నిలిచారన్నారు. ఈ కారక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ ఎంపీలు కె.లక్ష్మణ్, డీకే అరుణ, కేంద్ర మాజీ మంత్రి టి.సుబ్బిరామిరెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

ఇంధన రంగంలో దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు సంస్థల్లో ఒకటైన ఏజీ అండ్ పీ సంస్థ తమ కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తుండడాన్ని అభినందించారు. తిరుపతి నుంచి నూతన సీఎన్‌జీ, పీఎన్‌జీ ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఫ్యుయెల్ ఎనర్జీలో మార్పులు వస్తున్నాయని చెప్పారు. ఒకప్పుడు కట్టెల పొయ్యి మీద వంట చేసుకునే వాళ్లమని, ఉమ్మడి రాష్ట్రంలో 1995-96 నడుమ ఎల్పీజీ కనెక్షన్లు (దీపం) మంజూరు చేశామని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికీ దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. తాజాగా స్వచ్ఛమైన, సురక్షితమైన సహజ వాయువుతో కూడిన సీఎన్‌జీని పైపులైను ద్వారా ఇంటింటికీ సరఫరా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. '2014-19 నడుమ రాష్ట్రంలో రూ.11,120 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు, 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ల మంజూరుకు మా ప్రభుత్వమే భాగ్యనగర్ గ్యాస్, గోదావరి గ్యాస్, మేఘా గ్యాస్, ఐవోసీ, ఏజీ అండ్ పీ కంపెనీలకు అనుమతి ఇచ్చింది. అప్పట్లో నేను ముఖ్యమంత్రిగా నాచురల్ గ్యాస్ ట్యాక్సేషన్ 8 శాతం ప్రకటించగా.. గడచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. పైగా పన్నులను 24 శాతానికి పెంచేయడంతో ఈ సంస్థలు రాష్ట్రంలో తమ కార్యకలాపాలను నిలిపివేసి పొరుగు రాష్ట్రాలకు వెళ్లాయి. ఇప్పుడు మా ప్రభుత్వం ఈ పన్నులను తిరిగి 5 శాతానికి తగ్గించింది. కొన్ని నెలల కిందట శ్రీసిటీలో గ్యాస్ ఇన్‌ఫ్రా యూనిట్ ప్రారంభించాం. గత ఐదు నెలల్లో ఆ కంపెనీ 51 సంస్థలతో సంబంధాలు ఏర్పరచుకుని వేగంగా అభివృద్ధి చెందుతోంది' అని తెలిపారు. ఇటీవల ప్రధాని మోదీ విశాఖలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులో భాగంగా ఎన్‌టీపీసీ, జెన్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టును రూ.1.80 లక్షల కోట్లతో ప్రారంభించిన సంగతిని సీఎం గుర్తు చేశారు. రిలయన్స్ సంస్థ బయో ఫ్యుయెల్‌ను రూ.60 వేల కోట్ల పెట్టుబడితో 500 ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రీన్ కో ద్వారా సోలార్ విండ్, పంప్డ్ ఎనర్జీ వంటి వాటిపైన, అలాగే కాకినాడ పోర్టులో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుపైన రాష్ట్రప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఏజీ అండ్ పీ కంపెనీ రానున్న ఐదేళ్లలో రూ.10 వేల కోట్ల పెట్టుబడితో పది వేల మందికి ఉపాధి అందించేందుకు కృషి చేస్తోందని, ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. తర్వాత హోటల్ తాజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం సీఎన్‌జీ ఆధారిత వాహనాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అలాగే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా చెత్త సేకరణ కోసం సీఎన్‌జీ వాణిజ్య వాహనాలను తిరుపతి మున్సిపల్ కమిషనర్‌కు అప్పగించారు. రేణిగుంట మండలం గాజులమండ్యంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్కును, సీఎన్‌జీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను, చిత్తూరులో ఏజీ అండ్ పి ప్ర?థమ్ థింక్ గ్యాస్ సీఎన్‌జీ మదర్ స్టేషన్‌ను ప్రారంభించి.. నెల్లూరులో ఎస్‌సీఎన్‌జీ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఏజీ అండ్ పీ కంపెనీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన జపాన్ ప్రతినిధులతో కూడా ఆయన సమావేశమయ్యారు.

# ఎలాగైనా వెళ్లాల్సిందే

తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించే బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోయాయి. సొంత వాహనాల్లోనూ ప్రజలు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. సుమారు 8 లక్షల మందికి పైగా రైళ్లలో తరలివెళ్లినట్టు అధికారులు అంచనా వేశారు.ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ఏపీ వైపు వెళ్లే బస్సులను కూకట్‌పల్లి, మియాపూర్, అమీర్‌పేట, లక్డీకాఫల్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్ మీదుగా నడిపారు. వరంగల్ వైపు వెళ్లే బస్సులను ఉప్పల్‌కే పరిమితం చేశారు.కొన్నింటిని సాగర్‌రోడ్డు, బీఎన్‌రెడ్డినగర్, హయత్‌నగర్ వరకు పరిమితం చేశారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ బస్సులు, ఇతర వాహనాల్లో కలిపి 12 లక్షల మందికి పైగా వెళ్లారు. హైవేలన్నీ వాహనాలతో నిండుగా...: హైదరాబాద్%-%విజయవాడ జాతీయ రహదారిపై ఆదివారం కూడా రద్దీ కొన సాగింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ బస్టాండ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. పంతంగి టోల్‌ప్లాజా వద్ద తెల్లవారుజాము నుంచి రాత్రి 7 గంటల వరకు 65 వేల వాహనాలు వెళ్లాయి. నల్లగొండ జిల్లాలోని కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు 30 వేల వాహనాలు వెళ్లాయి.హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై యాదాద్రి భువనగిరి జిల్లా గూడూరు టోల్‌ప్లాజా నుంచి సాధారణ రోజుల్లో 30వేల వరకు వాహనాలు రాకపోకలు సాగించగా, ఆదివారం 70 వేలకు పైగా వాహనాలు వెళ్లాయి.

# కూసుమంచిలో 'ఇందిరమ్మ' నమూనా ఇల్లు

లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు ప్రతీ మండల కేంద్రంలో ఒక నమూనా ఇంటిని నిర్మించాలని అధికా రులు నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గతనెల 13న నమూ నా ఇంటి నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేయగా కేవ లం 30 రోజుల్లో శనివారం సాయంత్రానికి పర్తిచేశారు. ఈ ఇంటిని సోమవా రం మంత్రి పొంగులేటి ప్రారంభించనున్నారు. దీంతో రాష్ట్రంలోనే తొలి నమూ నా ఇల్లు కూసుమంచిలో అందుబాటులోకి రానుంది. కాగా, ఇదే నమూనాలో ఇంటిని నిర్మించుకోవాలనే నిబంధన ఏదీ లేకపోయినా.. రూ.5 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తిచేయొచ్చని లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తారు. కూసుమంచిలో 400 చదరపు అడుగుల్లో హాల్, కిచెన్, అటాచ్డ్ బాత్‌రూంతో బెడ్ రూంను నిర్మించారు. ఇంటి లోప లి గదు లు, ముందు వరండాలో టైల్స్ వేశారు. అలాగే, డా బా మెట్ల కింద టాయిలెట్‌ను నిర్మించారు. ఇంట్లో విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి ఫ్యాన్లు సైతం ఏర్పాటు చేశారు.

# నేటి నుంచే మహా కుంభమేళా!

ప్రయాగ్‌రాజ్, జనవరి 12: మహా కుంభమేళా సోమవారం నుంచి ప్రారంభంకానుంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తు న్న ఈ మహాకుంభ మేళా మొత్తం 45 రోజుల పాటు సాగనుంది. పుష్య పౌర్ణమి ని పురస్కరించుకుని సోమవారం తొలిపుణ్యస్నానంతో ఈ మహా క్రతువుకు యూపీ సర్కారు శ్రీకారం చుట్టనుంది. గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రాంతంలో నిర్వహించే మహా కుంభమేళాకు దేశ, విదేశాల నుంచి దాదాపు 35 కోట్ల మంది ప్రజలు హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేసింది. మహాకుంభమేళా సోమవారం లాంఛనంగా ప్రారంభం కానుండగా.. దీనికి రెండు రోజుల ముందు అంటే శనివారమే 25 లక్షల మంది ప్రజలు పవిత్ర స్నానా లు ఆచరించారని అధికారులు తెలిపారు. ఇక, మహాకుంభమేళా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో తరచుగా పరిశీలించిన సీఎం యోగి ఆదిత్యనాథ్.. దీనిని భారత దేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా అభివర్ణించారు. ఆధునికతకు, స్వచ్ఛతకు, భద్రతకు అతి పెద్ద ఉదాహరణగా నిలుస్తుందన్నారు. '

# బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

## మద్దెడు భూపాలపట్నం అడవుల్లో ఎదురు కాల్పులు

## ముగ్గురు మావోయిస్టుల మృతి



**క్రైమ్ మిర్రర్, బీజాపూర్, చత్తీస్ ఘడ్ :** తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గడ్ బీజాపూర్ జిల్లాలో ఆదివారం ఉదయం భారీ ఎన్కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా భూపాలపట్నం మద్దెడు అడవి ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ జిల్లా భూపాలపట్నం అడవి ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు కూంబింగ్ నిర్వహించగా ఎదురు కాల్పులు జరిగాయి పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదుర్కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మృతి చెందిన మృతదేహాలను స్థానిక హాస్పిటల్ కి తరలించారు. గడిచిన 30 రోజుల వ్యవధిలో వేరు వేరు చోట్ల జరిగిన ఎన్కౌంటర్లో దాదాపు 30 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందారు. చత్తీస్ ఘడ్ వరస ఎన్కౌంటర్లో నేపథ్యంలో సరిహద్దు జిల్లాలో తెలంగాణ పోలీసులు సైతం నిఘాపించి కూంబింగ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ పాలనతోనే గ్రామాల రూపురేఖల్లో మార్పు...!

## బ్లాక్ అద్యక్షులు మధుసూదన్ రెడ్డి...!

## ఆర్కతలలో రూ.20లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం....!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి..:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని నవాబ్ పేట్ మండల బీ బ్లాక్ అద్యక్షులు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం ఆర్కతల గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో సీ సీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ సర్పంచ్ వడ్డే రాములు,మాజీ ఎంపీటీసీ తలారి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ సంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలరి శేఖర్ తో కలిసి బీ బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తు మాయమాటలతో కాలం వెల్లదీస్తూ వచ్చిందని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి,దళితబంధు,రుణమాఫీ,ఉచిత కరెంటు, రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చినా బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎక్కడా అమలు చేయకుండా మాటలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గ్రామాల్లోని సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను చేపడుతూ అర్హులందరికీ పథకాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,నాయకులు భాగయ్య,వెంకటయ్య, గోపాల్,రాములు, దేవయ్య,అనంతయ్య, అంజయ్య,సామెల్,మల్లేష్, శివరాజ్,,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ కార్యకర్తలు సిద్ధం కావాలి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్




క్రైమ్ మిర్రర్, ములుగు(ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని బిసి భవన్ కార్యాలయంలో ఆదివారం బండి నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిపిఐ జోనల్ కమిటీ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ పాల్గొని మాట్లాడుతూ.. ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండలాలలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని, కార్మికులు, కర్షకులు, పేద, దిగువ మధ్యతరగతి ప్రజల కొరకు, విధ్యార్థులు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల, మధ్యాహ్న భోజన వంట కార్మికుల, ఆశ, అంగన్వాడీ, తదితర వర్గాల ప్రజల కొరకు నిత్యం పోరాటాలు సాగిస్తున్న సిపిఐ పార్టీ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఎన్నికల్లో పోటీ చేస్తేనే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అందుకు పై వర్గాల ప్రజలు కార్మికవర్గ పార్టీకి అండగా నిలబడాలని, బూర్జువా వర్గ పార్టీలను మతత్వ పార్టీలను ఓడిస్తేనే పై వర్గాలకు న్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రాజు, బండి నర్సయ్య, వడి సారయ్య, బండారి శ్రీనివాస్, యండి నాసర్, రైతు సంఘం జిల్లా కన్వీనర్ యండి అంజధ్ పాష, ఇంజం కొమురయ్య, జక్కుల అయిలయ్య, ప్రజాసంఘాల నాయకులు కొక్కుల రాజేందర్, తనుగుల రాజు, దాసరి సరోజన, దానం బిక్షపతి, మొలుగూరి రాంబాబు, రొంటాల రమేష్, తోట సంపత్, గుర్రం రమేష్, కొండ కుమార్, బోడ రఘు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# జనగాంలో ఉల్లాసంగా ఆర్ట్ క్రాఫ్ట్ వర్క్ షాప్

**సంస్థాన్ నారాయణపూర్, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** పిల్లల మానసిక ఎదుగుదలకు, సృజనాత్మక కళల అభివృద్ధికి ఆర్ట్ క్రాఫ్ట్ వర్క్ షాప్ లు ఎంతో ఉపయోగకరంగా వుంటాయని విద్యావంతులు అభిప్రాయపడ్డారు. సంస్థాన్ నారాయణపూర్ మండలం జనగాం గ్రామంలోని గత మూడు సంవత్సరాలుగా సిఎస్ఎ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత ట్యూషన్ సెంటర్ లలో ఆదివారం విద్యార్థుల కోసం ఆర్ట్ క్రాఫ్ట్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులు మట్టితో రకరకాల బొమ్మలు తయారు చేశారు. అలాగే కాగితాలను కత్తిరించి జంతువుల బొమ్మలను తయారు చేశారు. తమకు నచ్చిన బొమ్మలను ఎంతో ఉత్సాహంగా తయారు చేసిన విద్యార్థులు, ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ క్రాఫ్ట్ ట్రైనర్ జైన్, ఉపాధ్యాయులు రాధ, జ్యోతి, స్వప్న, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దాడి హేయమైన చర్య

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ

**సంస్థాన్ నారాయణపూర్, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** భువనగిరి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ ఎన్ ఎస్ యూ ఐ గుండాల దాడిని ఖండిస్తూ శాంతియుతంగా నిరసన తెలుపడానికి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తూ ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పార్టీ ఆఫీసులపై దాడి చేయడం ఆ ప్రజాస్వామికమైన చర్య ఇలాంటి దాడులు పునరావృతం అయితే దాడికి ప్రతి దాడి బిఆర్ఎస్ పార్టీ చేయడానికి వెనుకాడదని హెచ్చరిస్తున్నాం. బిఆర్ఎస్ పార్టీకి అక్రమ అరెస్టులు కేసులు కొత్త కాదని ఉద్యమ కాలంలో ఎన్నో చూశామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కట్టెల బిక్షపతి, పానుగోతు పాండురంగ, గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు బిక్షం, తెలంగాణ బిక్షం, బోడరాజు,రాచకొండ గిరి, సోమనబోయిన చందు, రాసాల వెంకటేష్,చిలివేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జీవితం అనేది దేవుడిచ్చిన గొప్ప వరం : ఎస్సై మాధవరెడ్డి




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** జీవితం అనేది దేవుడిచ్చిన గొప్ప వరం అని దాన్ని చేజేతుల నాశనం చేసుకోవద్దని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి వాహనదారులకు సూచించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం బిజెపి నాయకుడు గుర్రాల రాంభూపాల్ రెడ్డి పోలీసులకు, పాత్రికేయులకు, వాహనదారులకు ఉచిత హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, ఎస్సై మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని కోరారు రోడ్డు ప్రమాదాల జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి పడే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, పోలీసులు స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.





# సంకల్ప బలం వివేకానంద

## బీజేపీ మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేష్

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఘన నివాళులు

**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్(రామప్ప):** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మండలంలోని పాలంపేట గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ.. పుట్టినరోజు యువతపై అత్యంత ప్రభావాన్ని చూపిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని, అందుకే ఆ మహానుభావుడి పుట్టిన రోజును ఏటా "జాతీయ యువజన దినోత్సవం" గా నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఏదైనా సాధించగలననే ఆత్మవిశ్వాసాన్ని ఒక వ్యక్తిలో కలిగించడం కన్నా మించిన సాయం లేదని చెప్పిన మహానుభావులు వివేకానంద అని, ఈ రోజు నిరాశ, నిస్పృహలతో, మత్తు పదార్థాల బానిసత్వంలో కొట్టుమిట్టాడుతున్న యువతలో బలమైన ఆత్మవిశ్వాసం కలిగించడమే మన ముందున్న కర్తవ్యం కాబట్టి ఇందుకు వివేకానంద స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అందుకోవాలని, విద్యా వ్యవస్థ జ్ఞానాన్ని అందించడంతో పాటు సామాజిక బాధ్యతను, స్వావలంబనను పెంపొందించాలని అన్నారు. వివేకానంద 39 సం.లకే చనిపోయారని కాని వారి ఆశయాలు మాత్రం ఎప్పటికి యువత, ప్రజలలో నిలిచిపోయే విధంగా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని అన్నారు. అనంతరం బీజేపీ మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పైడాకుల మల్లేష్ ను బీజేపీ నాయకులు, కార్యకర్తలు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారుబోతుల యాదగిరి గౌడ్, పత్తి నాగేశ్వరావు, కొత్త వీరస్వామి, కాసర్ల సురేష్, కంచు కుమారస్వామి, కవ్వల శ్రీనివాస్, పెరిక ధర్మయ్య, ఒద్దుల రాందాస్, గూడబ్ సంతోష్, బెల్లంకొండ వినోద్, శాతరాజు విక్రాంత్, కన్నబోయిన నాగరాజు, జాటోత్ ధరమ్ సింగ్, బంటు మొగిలి, జంబల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ - ఇద్దరికీ గాయాలు



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్:** జయశంకర్ జిల్లా ఉమ్మడి మహాదేవపూర్ మండలం లెంకలగడ్డ అడవి ప్రాంతంలో ఆదివారం ఉదయం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. గాయాలైన వారిలో బెగుళూరు గ్రామానికి చెందిన మహేష్ మరియు పంకెన గ్రామానికి చెందిన సమ్మయ్యగా స్థానికులు గుర్తించారు. ఇందులో మహేష్ అనే యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం భూపాలపల్లి లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కి పంపించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 సోమవారం 13-1-2025


# స్వామి వివేకనందుడి ఆశయాలను కొనసాగించాలి

### సంస్థాన్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### వివేకానంద యువ కేంద్రం  అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకల

**సంస్థాన్ నారాయణపుర్, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** స్వామి వివేకానందుడి ఆశయాలు కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు. నారాయణపుర్ మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద యువ కేంద్ర  అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వివేకానందుడి ఆశయ సాధనకు వారి యొక్క స్ఫూర్తి ప్రతి ఒక్క యువకునికి మార్గదర్శకం కావాలని ప్రస్తుతం సమాజంలో యువకులు మద్యానికి జూదానికి బానిసలుగా మారుతున్నారని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. స్వామి వివేకానంద జయంతి వర్ధంతి వేడుకలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించుకుందామని అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,  దోనూరు వీరా రెడ్డి , వాయిల పెల్లి మాజీ సర్పంచ్, బచ్చనగోని  దేవేందర్ యాదవ్, సర్వేల్ మాజీ సర్పంచ్, భాస్కర్ నరసింహా గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు  సుర్వి రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మందు గుల్ల బాలకృష్ణ , మాజీ సర్పంచ్, కొండ్రెడ్డి నరసింహ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి  చంద్రా రెడ్డి ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు, పాశం  కృష్ణ యాదవ్ , తెలంగాణ బిక్షం , పేర రమేష్ ,సిపిఐ గ్రామ కార్యదర్శి చిలువేరు అంజయ్య ,స్ఫూర్తి  కళాశాల కరెస్పాండెంట్ రాపర్తి సురేష్ గౌడ్, వివేకనంద యువ కేంద్ర, సీనియర్ వివేకానంద యువ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు,



సురపల్లి వెంకటేశం, గొల్లూరి యాదగిరి, సీనియర్ సభ్యులు సభ్యులు, రాసల యాదయ్య సాగర్, వంగరి రఘు, బాకారం నాగరాజు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, సురపల్లి శివాజీ, సూరపల్లి జవహర్, బీజేవైఎం మండల శాఖ అధ్యక్షులు,  ఉష్కాగుల గిరి గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు, జక్కర్తి బిక్షపతి, కుడాల మహేందర్ రెడ్డి, కట్కూరి  వెంకటేష్ గౌడ్, చిలువేరు వెంకటేశం, వీరమల్ల ఆంజనేయులు గౌడ్. గూడూరు మంజునాథ్ రెడ్డి, గునిగంటి రాజు గౌడ్, బద్దుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి: తల్లోజు ఆచారి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, కల్వకుర్తి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్,  కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ లను తల్లోజు ఆచారి ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మీద ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా పడే అవకాశం లేదు.. కాబట్టి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ప్రతి వార్డులో ప్రతి ఊరిలో బిజెపి జెండా ఎగురుతుందని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవిగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి, గుండూరు సర్పంచ్ కిష్టారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బండెల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, కిరణ్ రెడ్డి, శివకుమార్, మండల పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

### క్రికెట్ టోర్నమెంట్ల ప్రారంభోత్సవంలో దశరథ్ నాయక్





**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** సంక్రాంతి సందర్భంగా కడ్తాల్ మండలంలోని పలు గ్రామాల్లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పలు క్రికెట్ టోర్నమెంట్ లను ప్రారంభించారు. ముందుగా గడ్డమీద తండా గ్రామపంచాయతీలో చినావత్ లక్ష్మణ్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం ముద్విన్ గ్రామపంచాయతీ పరిధిలోని కోరుసకొండ తండాలో సభావట్ చందులాల్ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. తదుపరి గోవిందపల్లి తండాలో గోవిందపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రాములు నాయక్,  చత్రు నాయక్, పాండు, మాజీ ఉపసర్పంచ్ రమణ, శారద, పాండు, నాయకులు రమేష్, రాందాస్, రాజా, సోమల శివరాం, బన్సీ సైలాల్, మన్య, మహేష్, లక్ష్మణ్, రవి, మల్లేష్, బాల గోపాల్, రాజేందర్, కుమార్, రాజు నాయక్, పాండు నాయక్, దేవు నాయక్, వీర నాయక్, సూర్య, రమేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### రాష్ట్రస్థాయి చెస్ పోటీలు, ఫుట్ బాల్ పోటీల

### ప్రారంభ కార్యక్రమంలో  ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో యువజన క్రీడోత్సవాల సందర్భంగా, చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో  ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన చెస్ రాష్ట్రస్థాయి పోటీలను, ఫుట్ బాల్ పోటీలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే చదువుతోపాటు క్రీడల్లోనూ తర్ఫీదు ఇవ్వాలని క్రీడల వలన దేహదారుణ్యం సమకూరడంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తోందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రతి నియోజకవర్గ మండల స్థాయిలలోనూ క్రీడా మైదానాలను అందుకు కావలసిన సామాగ్రిని పూర్తిస్థాయిలో అందించి క్రీడాకారులను  ప్రోత్సహిస్తుందని  ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా క్రీడల్లోపాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను జట్టు జట్టుగా పరిచయం చేసుకొని గెలుపు ఓటములు సహజమని క్రీడాకాలకు తెలియజేశారు కొద్దిసేపు గ్రౌండ్లో ఫుట్ బాల్ క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.కార్యక్రమంలో  వనపర్తి మున్సిపల్ చైర్మన్  పుట్టపాకుల మహేష్,, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి




ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు చీర్ల సత్యం, వెంకటేష్,విభూది నారాయణ నక్క రాములు,  కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## యువత క్రీడల్లో రాణించాలి: చిలుక మధు

**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్ :** యువత చదువులతో పాటు క్రీడా రంగాల్లో కూడా రాణించాలని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అనాజ్ పూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆనాజ్ పూర్ ప్రీమియం లీగ్ సీజన్-10 అనాజ్ పూర్ పాటి ప్రీమియర్ లీగ్ సీజన్-7, జూనియర్ నవోదయ యువజన సంఘం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్లను ఆదివారం ఉదయం చిలుక మధుసూదన్ రెడ్డి గ్రామ పెద్దలు, పలు యువజన సంఘాల సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడాల్లో రాణించి తమ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీం స్పాన్సర్స్ తో పాటు క్రీడాకారుల, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి..

### భారత పాశ్చాత సంస్కృతిని యోగాను పరిచయం చేసింది  స్వామి వివేకానంద

### సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో స్వామీ వివేకానంద 162వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి యువకులకు జాతీయ యువజన దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస బోధనలతో పరిపూర్ణ విశ్వాసంతో సమాజములో ఉన్న రుగ్మతలను మూఢ నమ్మకాలు దూరం చేసి యువతలో ఆత్మస్థైర్యం కలిగించే ప్రసంగాలు చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు విపరీతమైన కోరికలు ఆశలు కలిగిన వారికే దుఃఖం వస్తుందని  దుఃఖం లేని సమాజం అంటే స్వార్థం లేని సమాజం అని తెలిపారు. వనపర్తి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్. జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్. నందిమల్ల అశోక్,పి.రమేష్ గౌడ్,గంధం.పరంజ్యోతి, బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉంగ్లం.తిరుమల్,జాత్రు నాయక్, డాక్టర్.డ్యానియల్,స్టార్.రహీమ్, సూర్యవంశపు.గిరి,చిట్యాల.రాము, జోహెబ్ హుస్సేన్,హేమంత ముదిరాజ్,
మంద.రాము,పి.సురేష్,నాగరాజు,శివ,లక్ష్మణ్,అఖిలేందర్,ముని ఉన్నారు.

# భూపాలపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### బొలెరో వాహనం ఢీ కొట్టిన కారు

### పలువురికి గాయాలు, ప్రధాన ఆసుపత్రికి తరలింపు





**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి:** జయశంకర్ జిల్లాలో ఆదివారం (శనివారం అర్ధరాత్రి దాటాక..) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం భూపాలపల్లి కాళేశ్వరం జాతీయ రహదారిపై ప్రయణిస్తున్న బొలెరో వాహనంను అతివేగంగా ప్రయాణిస్తున్న కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అటుగా ప్రయాణిస్తున్న వాహనదారులు ఈ ప్రమాదాన్ని చూసి అంబులెన్స్ కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను స్థానిక జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాల గురించి దర్యాప్తు చేస్తున్నారు, ప్రమాదంలో గాయపడిన వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పర్వేద గ్రామ ప్రజలకు సొంత నిధులతో వైకుంఠ

### అభివృద్ధి బాటలో  పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ ...తండ్రి బాటలో తనయుడు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఆదివారం రోజు పర్వేద గ్రామంలో మాజీ సర్పంచ్ ఎన్కతల అనిత సురేందర్ గౌడ్  పర్వేద గ్రామ పంచాయతీకి వారి సొంత నిధులతో  తండ్రి కీ.శే.ఎన్కతల బాగయ్య గౌడ్  జ్ఞాపకార్థం వైకుంఠరథం ను అందించడం జరిగింది. అలాగే మన వూరికే కాకుండా చుట్టుపక్కల గ్రామాలు కూడా వినియోగించుకోగలరని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ ఎల్లయ్య  గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు,గ్రామ పెద్దలు,యువకులు పెద్దఎత్తున పాల్గొని వారి సేవలను కొనియాడారు.భవిష్యత్తులో వారు మరిన్ని పదవులను చేపట్టి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. పేద ప్రజల పెద్ద అన్నగా పర్వేద గ్రామ మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్.  ఆడపిల్ల పెండ్లికి పెద్దదిక్కుగా పుస్తె  మెట్టెలు అందజేసిన మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్.

# నవ భారత యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద...

## ● వివేకానందుడి ఆశయ సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని ● ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో స్వామి వివేకానందుడి 162 వ జయంతి సందర్భంగా ఆయన నిలువెత్తు విగ్రహానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా యువజన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని యువత సన్మార్గంలో ఉంటే దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని చెప్పిన వివేకానందుడి ఆశయ సాధన కోసం వనపర్తి నియోజకవర్గంలోని యువకులందరూ పాటుపడాలని ఆయన కోరారు ప్రపంచమే హర్షించదగ్గ మేధావి వివేకానందుడని ఆయన జయంతి మనందరికీ పండగ దినోత్సవమని ఎమ్మెల్యే పేర్కొన్నారు వివేకానంద జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని చీమనగుంటపల్లి. పామిరెడ్డి పల్లి లో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానందుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి డెలిగేట్,టెలికం సభ్యులు శంకర్ ప్రసాద్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు చీర్ల




సత్యం, వెంకటేష్,విభూది నారాయణ నక్క రాములు, బి కృష్ణ ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పార్టీ ఆఫీసులో వివేకానంద జయంతి వేడుకలు

### చల్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

### వివేకానంద చిత్రపటానికి పూలమాలలు

**క్రైమ్ మిర్రర్, కాటారం:** స్వామి వివేకానంద జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. నేటి యువత వివేకానంద స్వామిని స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర బీజేపీ నాయకులు చల్ల నారాయణరెడ్డి అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ యువత వివేకనంద అడుగుజాడల్లో నడవాలని ఆయన మాటలే యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి మండల అధ్యక్షుడు కి సన్మానం

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండలం బిజెపి మండల అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన బోల్ల సుదర్శన్ నీ బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఏలె చంద్రశేఖర్ సన్మానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని అగ్రస్థానంలో గెలిపించాలని చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మారోజు అనిల్, మండల ఉపాధ్యక్షుడు గంగాధర్ దయాకర్, కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, బీజేవైఎం అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ రెడ్డి, అమన గంటి శివ, కీర్తి వెంకటేశం, నరేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ముగిసిన సంక్రాంతి క్రీడోత్సవాలు

### ఉత్కంఠ భరితంగా సాగిన వాలీబాల్ పోటీలు

### కనువిందు చేసిన రంగవల్లులు

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్ఎస్సి ఏ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతికి ఉత్సవాలను నిర్వహించారు. సంక్రాంతి క్రీడోత్సవాలలో వాలీబాల్ మరియు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. వాలీబాల్ చివరి రోజు పోటీలు ఎంత ఉత్కంఠ భరితంగా నువ్వా నేనా అన్నట్లు సాగాయి. వాలీబాల్ మరియు ముగ్గుల పోటీకి బహుమతులను దాతలు కొండూరు భాస్కర్, ఐటిపాముల రవి అందించారు .వాలీబాల్ పోటీలలో మండలంలోని పులిగిల్ల గ్రామానికి ప్రథమ బహుమతి 5,016 వలిగొండ గ్రామానికి ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. 3016 అదేవిధంగా ముగ్గుల పోటీలు కనువిందు చేశాయి ఈ పోటీలలో ములుపోజు తేజశ్రీ కి ప్రథమ బహుమతిగా 4,016 నగదు మరియు షీల్డ్ భాషవాడ పావని కి 3,016 నగదు ద్వితీయ బహుమతి బోదాసు గంగాభవానికి తృతీయ బహుమతిగా 2,016 నగదు మరియు షీల్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొండూరు బాలరాజు, పబ్బు ఉపేందర్ బోస్, కుంభం వెంకట పాపిరెడ్డి, పోలేపాక నాగేందర్, హైటిపాముల సత్యనారాయణ, కూర శ్రీనివాస్, కాసుల వెంకటేశం, పబ్బు వెంకటరమణ, దంతూరి రాములు, ఎల్లంకి రాజు, ఆలకుంట్ల శ్రీనివాస్, గంజి చండీ ప్రసాద్ స్వామి రాజ్, మల్లేశం, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా గొడ్డేటి పవన్ కుమార్ నియామకం



**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** నేరేడుచర్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు మండల కోశాధికారిగా పదవి బాధ్యతలు నిర్వహించి భారతీయ జనతా పార్టీ స్టేట్ డిసిప్లినరీ కమిటీ సభ్యులు నాగురావ్ నామాజీ ఆధ్వర్యంలో ఎంపిక చేసినట్లు నూతనంగా ఎన్నికైన గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్ తెలిపారు. తనపై ఉంచిన ఈ బాధ్యతను శక్తి వంచన లేకుండా కృషి చేసి పార్టీ బలోపేతానికి పాటుపడతానని ఆయన తెలిపారు.అనంతరం ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు బొబ్బ భాగ రెడ్డి, మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, బిజెపి స్టేట్ నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తన వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్న మాజీ మండల అధ్యక్షులు, నూతనంగా జిల్లా కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన పార్థనబోయిన విజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు...



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా భారతీయ విద్యార్థి పరిషత్ (ఏ.బీ.వీ.పీ.) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి సాథ్విక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వైష్ణవి, లడ్డు, తరుణ్,కన్న,నిస్సి,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు: రాజ్ కుమార్ రెడ్డి



### భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డిని కలిసిన గ్రామస్థులు

**నారాయణపేట, క్రైమ్ మిర్రర్:** అప్పిరెడ్డిపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ అప్పిరెడ్డిపల్లి గ్రామస్తులు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ లోని భీష్మరాజ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆదివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. నారాయణపేట జిల్లా నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ గ్రామానికి చెందిన మాధవ్, కథలప్పలు నారాయణపేటకు చెందిన నరసింహతో కలిసి రాజ్ కుమార్ రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పిజెఆర్...



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో మహనీయులు పి జనార్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..పిజెఆర్ కార్మిక నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజెఆర్ గారని, దానికి తోడు తన రాజకీయ జీవితం ఎందరికో ఆదర్శంగా నిలిచిందని నిరుపేదలకు కూడు, గూడు ఎంత అవసరమో గుర్తించి పాపిరెడ్డి నగర్ లో కూడు, గూడు కల్పించిన మహనీయుడని కొనియాడుతూ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పాపిరెడ్డి నగర్ లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, కే రమేష్, గోపాల్ యాదవ్, బస్వరాజ్, ఎస్ పి రెడ్డి, ఎం కొండల్ రెడ్డి, కుమార్, కుటుంబ రావు, సైదులు కాశీనాథ్, దానయ్య, అనిల్ ఎస్ఎఫ్ఎ నాగేశప్ప, లక్ష్మి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల స్థావరాలపై కోటపల్లి పోలీసుల దాడులు

కోటపల్లి మండలంలోని నాగంపేట బొప్పరం గ్రామ శివారున ఉన్న అటవీ ప్రాంతంలో కోడిపందేలు నిర్వహిస్తున్నారని ముందస్తు సమాచారం మేరకు స్థావరంపై ఆదివారం ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో పాటు 10 కోళ్ళు , 7 మొబైల్స్ రూ.59వేల780 నగదును స్వాధీనం చేసుకొన్నారు. అలాగే 4 బైక్‌లు సీజ్ చేశారు. పోలీసుల రాకను గమనించిన పందెం రాయుళ్లు తమ వాహనాలను అక్కడే వదిలేసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు పట్టుకోవడం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

| ‡T... & q +~ ÆT\ $es \T

1. జనగామ మల్లయ్య s/o లాస్మయ్య, 50yrs, నేతకానీ, కొండా పేట్
2. పొట్టల రాజేందర్ s/o ముత్తయ్య, 30 yrs, నేతకానీ, కొండా పేట్
3. సునాట్కారి రాజేష్ s /రామయ్య, 35yrs,నేతకానీ, కొండా పేట్
4. దుర్గం రమేష్ s/o పరదేశీ, 25 yrs, నాగం పేట్
5. చిప్పకూర్తి బాపు s/o లచ్చయ్య, 36yrs, నాగం పేట్
6. వెంకట్ s/o లచ్చయ్య, 40 yrs కోయ, కొండపేట
7. గాండ్ల రవి s/o ఆగయ్య, 25 yrs, బెస్తా, కల్మ పేట్



# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

6 సోమవారం 13-1-2025


# పిట్లం పట్టణం నడిబొడ్డున ఏటీఎం చోరీ..!

**నిఘా నేత్రాలు నిద్రపోయాయా..?.. పర్యవేక్షణ కరువైందా..?**

**పిట్లం పట్టణ కేంద్రంలో కాకుండా పక్కదారి పట్టిన పెట్రోలింగ్..?**






**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని నడి బొడ్డున ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఏటీఎంలో శనివారం రాత్రి దొంగలు చోరీ చేసి 17లక్షల 79 వేల రూపాయలు ఎత్తుకు పోవడం కామారెడ్డి జిల్లాలో సంచలనంగా మారింది. దొంగతనం చేసింది ఇక్కడి వారా,అంతర్రాష్ట్రల నుంచి వచ్చారా అనే కోణంలో పోలీసు అధికారులు విచారణ చేపట్టారు.కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి పర్యవేక్షణలో ఈ నేరంపై పరిశోధన జరుగుతుంది.కాగా పిట్లం మండల కేంద్రంలో సీసీ కెమెరాలు పెట్టినప్పటికీ,పిట్లం మండల కేంద్రం మొత్తం సీసీ కెమెరాలు పెట్టి కంట్రోలింగ్ వ్యవస్థను పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేశారు.ముఖ్య కూడళ్లలో జరిగే నేరాలు,ట్రాఫికింగ్ వ్యవస్థపై అప్పట్లో పోలీసులకు నిఘా ఉండడం మూలంగా కొద్దిలో కొద్ది అయిన పోలీసులకు నియంత్రణ ఉండేది.రాను,రాను ఈ సీసీ కెమెరాల పనితీరు సరిగా లేకపోవడం,అక్కడ,అక్కడ సీసీ కెమెరాలు పనిచేయక పోవడం,ఈ విషయాన్ని పోలీసులు సీరియస్ గా తీసుకోకపోవడంతో నేరాలపై పోలీసులకు నియంత్రణ లేకుండా పోయింది.నిత్యం పెట్రోలింగ్ చేయాల్సిన పోలీసులు పెట్రోలింగ్ మరిచిపోయి వారికి ఎక్కడ లాభం ఉంటే అక్కడికే పెట్రోలింగ్ చేస్తున్నారు.కొంత కాలం ఇసుక ట్రాక్టర్ ల కోసం వెళ్లి డబ్బులు వసూలు కొరకు పెట్రోలింగ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఏది ఏమైనా పెట్రోలింగ్ చేయాల్సిన పోలీసులు పెట్రోలింగ్ చేస్తే మండల కేంద్రం నడి బొడ్డున గల ఏటీఎంలో దొంగతనం జరిగే అవకాశం ఉండేది కాదు అని మండల ప్రజలు అంటున్నారు.పెట్రోలింగ్ పై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఇప్పటికైనా వారిపై నిఘా పెంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## హైదరాబాద్ విజయవాడ హైవే హెచ్ 65 పై సంక్రాంతి సందడి

**వాహన రాకపోకలను పరిశీలించిన మల్టీ జోన్ ఐజి సత్యనారాయణ**

**వాహనదారులు పోలీసులకు సహకరించాలి**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** హైదరాబాదు నుండి ఆంధ్ర ప్రాంతానికి వెళ్లే వాహనదారులు పోలీసులకు సహకరించాలని మల్టీ జోన్ ఐజి సత్యనారాయణ సూచించారు. ఆదివారం చిట్యాల పట్టణంలోఐజి వాహన రాకపోకలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్ ప్లాజాల వాహనాల రద్దీ భారీగా పెరుగుతున్నందున రద్దిని నియంత్రించడానికి టోల్ ప్లాజా సిబ్బంది, పోలీసులు ట్రాఫిక్ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. పంతంగి టోల్ ప్లాజా వద్ద విజయవాడ వైపు 10 టోల్ బూతులను తెరిపించామని పేర్కొన్నారు.జాతీయ రహదారిపై వాహనాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని దానికి తగ్గట్టుగానే ఇక్కడ వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు.వాహనదారులు అతివేగంతో నడపవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట ఎస్పీ శరత్ చంద్ర పవర్, డిఎస్పీ శివరాం రెడ్డి, చిట్యాల ఎస్ఐ ధర్మ పాల్గొన్నారు

## గట్టుప్పలలో జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు




**గట్టుప్పల, క్రైమ్ మిర్రర్ :** లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గట్టుప్పల గ్రామంలో జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు జరుపుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి వి రమణ , స్టార్ కమిటీ మెంబర్ వీరభద్రరావు ,మాజీ జెడ్పిటిసి చండూర్ కర్నాటి వెంకటేశం , తెలంగాణ కురుమ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుండే వెంకటేష్ , గట్టుప్పల వ్యాపారస్తులు ఇడం శ్రీనివాస్ మరియు లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దోర్నాల వినయ్ కుమార్ ఉపాధ్యక్షులు భీమగాని సుభాష్ , ప్రధాన కార్యదర్శి కొంగరి మల్లికార్జున , కోశాధికారి ఇడం విజయకుమార్, సహాయ కార్యదర్శి నీలాంటి రాజు మరియు యూత్ సభ్యులు పున్న నరేందర్ , పున్న మల్లేష్, అప్పం భాస్కర్ , గుర్రం శ్రీనివాస్ , గంజి సురేష్ సంతోష్ కుమార్ మరియు నామన్ జీవన్ పాల్గొన్నారు.

## మందా జగన్నాథం అకాల మరణం ఉమ్మడి జిల్లాకు తీరని లోటు....



**వనపర్తి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లాఅధికార ప్రతినిధి: వాకిటి శ్రీధర్ వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :**మాజీ ఎంపీ మంద జగన్నాథం మరణం బాధాకరం అని వాకిటి శ్రీధర్ అన్నారు.మాజీ ఎంపీ మరణం పట్ల ఒక ప్రకటనలోసంతాపం తెలిపారు..తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతో పాటు రాష్ట్రంలోని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం మందా జగన్నాథం ఎనలేని కృషి చేశారని,వారి అకాల మరణం రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు గా ఉండి ఎంతో అభివృద్ధి చేసారు అని మాజీ ఎంపీ డాక్టర్ మందా జగన్నాథం ఎంతో కృషి చేశారని తెలిపారు.వారి అకాల మరణం దురదృష్టకరమని,మంద జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.



## బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**పిట్లం క్రైమ్ మిర్రర్:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు,కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...స్వామి వివేకానంద భారతదేశ ఔన్నత్యాన్ని భారతీయ సంస్కృతి సంప్రదాయాలను అమెరికాలోని చికాగో సర్వమానవాళి సమావేశంలో ప్రపంచానికి చాటి,సింహ గర్జన చేసి,యువతకు స్ఫూర్తిగా నిలిచారని,వారి వారి స్ఫూర్తిని కొనసాగించాలని,వారి అడుగుజాడల్లో బడుగు బలహీన వర్గాలు నడువలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా ఇన్చార్జి ప్రెసిడెంట్ కుమ్మరి యాదగిరి,జిల్లా ఇన్చార్జి సూర్య మల్లేష్,చింతల శంకర్,తెలంగాణా బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విట్టల్,అధ్యాపకుల సంఘం కామారెడ్డి జిల్లా ఇన్చార్జి అంబిర్ శ్రీనివాస్ రావు,అధ్యాపకులు శేఖర్,సంతోష్ పాపారావు బాబురావు,నర్సింలు,రాజు,రవి,బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు చింతల శంకర్,బీసీ సంఘం జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్,బీసీ సంఘం కామారెడ్డి నాయకులు నవీన్,పెంటయ్య, మహేందర్,అంబదాస్,శ్రీనివాస్ యాదవ్,బాబా,యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆస్పత్రికి తల్లి బాడీనీ డొనేట్ చేసినకొడుకు రవీందర్..!

**జగిత్యాలజిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** అవయవదానం మహాదానం అంటారు. తన తల్లి శరీరాన్ని ఏదైనా వైద్యవిద్యా సంస్థకు దానం చేయాలనే తల్లి చనిపోయినా ఆయన గొప్ప సంకల్పానికి ఆయువు పోశారు. రవీందర్ ఉద్వేగానికి లోనవుతూ, చెమర్చిన కళ్లతో తన న తల్లి శరీరంవైద్య విద్యార్థుల పరిశోధన కోసం ఉపయోగపడుతుందని భావించి మెడికల్ కాలేజీకి డొనేట్ చేసాను అన్ని తెలిపారు.రవీందర్ సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వృద్ధులకు పేదలకు రవీందర్ స్వచ్ఛంద సంస్థ ద్వారా సహాయం చేస్తూ ప్రజల్లో మమేకమవుతున్నరు.రవీందర్ తల్లి లక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటూ స్థానికులు రవీందర్ ను అభినందించారు.

## బీజేపీ మండలాధ్యక్షుడిగా మాధపురం శ్రీకాంత్ నియామకం

**నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ**



### అధిష్టానానికి నా ధన్యవాదాలు:శ్రీకాంత్

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):మొయినాబాద్ మండలం బీజేపీ నూతన మండలాధ్యక్షుడిగా ముర్తుజగూడ గ్రామానికి చెందిన మాధపురం శ్రీకాంత్ ఆదివారం నియమితులయ్యారు.నిన్నటి వరకు బీజేవైఎం మండలాధ్యక్షుడిగా పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకుని పార్టీ బలోపేతానికి కృషి చేసిన విషయం విధితమే.ఈ సందర్భంగా మాధపురం శ్రీకాంత్ మాట్లాడుతూ..నా నియామకానికి సహకరించిన అధిష్టానానికి,ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.మరింతగా పార్టీ బలోపేతానికి అందరికి కలిసి పనిచేస్తానని,రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

## అయ్యవారికి దండం పెట్టు..

**పల్లెల్లో కనిపించని గంగిరెద్దుల ఆటలు**

**ఆధునిక సమాజంలో ఆదరణ కరువు**

**ఇబ్బందుల్లో గంగిరెద్దులవారి బతుకులు**



వేలేరు: సంక్రాంతి పండుగ వచ్చిందంటే గంగిరెద్దుల వారికి పండుగే. బసవన్న కాలికి, మెడకు గజ్జెల పట్టీలు కట్టి.. రంగురంగుల వస్త్రాలతో అందంగా అలంకరించి, కొమ్ములకు రంగులద్ది.. సన్నాయి ఊదుతూ.. ఊరూరా తిరుగుతూ సందడి చేస్తారు. అయితే పండుగ వేళ ఇళ్ల ఎదుట సందడి చేసే గంగిరెద్దుల ఆటలు నేటి ఆధునిక సమాజంలో కనుమరుగవుతున్నాయి. హనుమకొండ జిల్లా వేలేరు మండలం మద్దెలగూడెం గ్రామంలో సుమారు 45 గంగిరెద్దుల వారి కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరికి గంగిరెద్దుల ఆటనే ప్రధాన వృత్తి. తాతల కాలం నుంచి అదే వృత్తిని నమ్ముకుని జీవనాన్ని గడుపుతున్నారు. వీరికి అంతో ఇంతో ఆదాయం వచ్చేది సంక్రాంతి పండుగ సమయంలోనే. మిగతా సమయంలో గంగిరెద్దుల ఆటతో వచ్చే ఆదాయం సరిపోక బతుకుదెరువు కష్టమై కూలి పనులు చేస్తున్నారు. అలాగే ఎవరైనా చనిపోతే దశదినకర్మ సమయంలో వెళ్లి ఆటలు ఆడిస్తూ ఉంటారు. ప్రభుత్వాలు మారుతున్నా తమ జీవితాల్లో వెలుగులు రావడం లేదని వారు వాపోతున్నారు.

# రంగవల్లులతో సంక్రాంతి శోభ..

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహిళలకు ముగ్గుల పోటీలు

## ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు అందజేసిన సింగిరెడ్డివాసంతి





**వనపర్తి (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని వల్లబ్ నగర్ శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో జరిగిన ముగ్గుల పోటీలలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సతీమణి శ్రీమతి వాసంతి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు మరియు సంక్రాంతి సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఉంగ్లం అలేఖ్య తిరుమల్ ఆధ్వర్యంలో జ్యోషి సంధ్య గోపాల శర్మ. అంగడి నరేందర్.ఐటీసీ డీలర్ మధుసూదన్ రెడ్డి.శ్రీవారిభోజనశాల మానసగంగాధర్. సహకారంతో నిర్వహించిన ముగ్గుల పోటీలలో 29 మంది మహిళలు పాల్గొని అంగరంగ వైభవంగా ముగ్గులు వేశారు న్యాయ నిర్ణీతలుగా ఉపాధ్యాయురాలు శ్రీమతి సుధారాణి శ్రీమతి జనంపల్లి శ్రీదేవి డాక్టర్ దివ్య తేజ విచ్చేసి ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలను నిర్ణయించారు ప్రథమ విజేత అప్పరాల నిఖిత 5000రూ నగదు బహుమతి ద్వితీయ విజేత శ్రీమతి మల్లేశ్వరి కి 3000రూ నగదు బహుమతి తృతీయ విజేత కలకొండ మిత్ర కు ప్రత్యేక బహుమతి మరియు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు సింగిరెడ్డి వాసంతి ఆలయ ధర్మకర్త శ్రీ అయ్యులూరి రఘునాథ ఆచార్యుల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికికార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాజీ మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ సీనియర్ నాయకులు నీల స్వామి వేణు రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ ఎం మాధవరావుపల్లి సునీల్ వాల్మీకి విద్యార్థి సంఘం నాయకులు హేమంత్ ముదిరాజ్ విచ్చేశారు కార్యక్రమంలో %ఎతీం% నాయకులు కడం శేఖర్ దండు శీను యాది వార్డు మహిళా అధ్యక్షురాలు దండు సుజాత వెంకటేశ్వర స్వామి భక్త బృందం యువకులు వికాస తరంగిణి సభ్యులు అంగన్వాడీ కార్యకర్త శ్రీమతి పద్మ దండు చిత్ర శ్రీనివాసులు దండు యాది జానకి రాముడు తదితరులు పాల్గొన్నారు..



## యువ కాంగ్రెస్ నేత తల్లి దశదిన ఖర్మ కార్యక్రమం కి హాజరైన జగదీశ్వర్ గౌడ్..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** కె. ఎస్. ఆర్ కాలనిలో నివాసం ఉంటున్న కాంగ్రెస్ పార్టీ కి చెందిన యువనేత హరీశ్ గౌడ్ మాతృమూర్తి అనసూయ గౌడ్ పది రోజుల క్రితం మెదక్ జిల్లా నర్సాపూర్ పారెస్ట్ రోడ్ రోడ్ ప్రమాదంలో మృతి చెందింది విదితమే ఎల్.ఐ.జి లోని బి. హెచ్. ఈ. ఎల్ ఇంజనీర్స్ అండ్ ఆఫీసర్స్ అసోషియేషన్ గ్రౌండ్స్ రామచంద్రపురంలో ఆదివారం రోజున జరిపిన దశదినఖర్మ కార్యక్రమం కు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ హాజరయ్యి ఆమె చిత్ర పటానికి పూలు చల్లి అంజలి ఘటించారు. అలాగే వారి తండ్రీ యం.యాదగౌడ్ సోదరులు సుధాకర్ గౌడ్ , సురేష్ గౌడ్ లకి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోర్నాల రవికుమార్ గౌడ్, కె.రాంబాబు, సురేష్ యాదవ్, కొండా అశోక్ గౌడ్, నవీన్ నేత, బాలు కిరణ్, రాజిరెడ్డి, పత్తి నాగరాజు, కుతాడి రాజు, మహిపాల్ రెడ్డి, శంకర్ , సాయిగౌడ్, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యాద్రిలో అష్టోత్తర శత కలశాభిషేకం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** వలిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలో గల శ్రీ మత్స్య గిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ గోదాదేవి సన్నిధిలో అష్టోత్తర శత కలశాభిషేకం 108 కలశాలతో సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి ఘనంగా మంగళ స్నానాలు సమర్పించి, కల్యాణానికి ముస్తాబు చేసి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్త బండి రవి, అర్చకులు, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈరోజు 11 గంటలకు కలెక్టర్ కాంప్లెక్స్ మీటింగ్ హాల్లో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద గారి జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగినది




**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ జనవరి12 న్యూస్:** ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత అంజి వర్మ , జిల్లా వ్యాయామ విద్య అధ్యక్ష కార్యదర్శులు వి సురేందర్, డి రమేష్ ,వివిధ సంఘాల నాయకులు యువతీ యువకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి .శంకర్ గోదావరిఖని గారు తదితరులు పాల్గొన్నారు. ఈనెల ఏడవ తారీఖున జరిగిన రాష్ట్రస్థాయి యూత్ ఫెస్టివల్ హైదరాబాద్ లో పాల్గొన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది.నేటి యువతీ యువకులు స్వామి వివేకానంద గారిని స్ఫూర్తిగా తీసుకొని భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను అలాగే జాతి ఔన్నత్యం కొరకు పాటుపడాలని యువతి యువకులు మహనీయుల స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ వార్త మీ అమూల్యమైన పత్రికలో ప్రచురించవలసిందిగా కోరడమైనది. A .సురేష్ జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి, పెద్దపల్లి

## న్యూట్రిషన్ సెంటర్ ని ప్రారంభించిన మాజీ మంత్రి



**వనపర్తి క్రైమ్, మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి పట్టణం కేంద్రంలోని 6 వ వార్డు పాన్ గల్ రోడ్డు దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన కవిత న్యుట్రిషన్ వరల్డ్ సెంటర్ ను ప్రారంభించి యజమాని కవిత నాయక్ కు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ ,వాకిటి శ్రీధర్ ,రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్ ,గంధం.పరంజ్యోతి, కౌన్సిలర్స్ బండారు.కృష్ణ, నాగన్న యాదవ్, కంచె రవి, ప్రేమ్ నాథ్ రెడ్డి ఉంగ్లంతిరుమల్,జాత్రు నాయక్, గౌడనాయక్,శంకర్.నాయక్, డాక్టర్. డ్యానియల్,స్టార్ రహీమ్,చిట్యాల.రాము,సర్వవంశం గిరి, తదితరులు ఉన్నారు.

# స్వామి వివేకానంద 162వ జయంతి

## ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేకల బాలు యాదవ్



**భువనగిరి, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** 1893 సెప్టెంబర్ 11వ తేదిన విశ్వ వేదికపై స్వామి వివేకానంద అంటే విశ్వమత మహాసభలు, వివేకానంద అనేంత గొప్పగా చరిత్రలో పర్యాయ పదాలుగా మారిపోయింది.మహోన్నత ప్రాచీన భారతీయ సంస్కృతి దేశభక్తిని జాతీయ భావాన్ని ప్రతి ఎదలో ప్రతి ధ్వనించేట్లు చేసిన మహనీయుడు విలక్షణ జీవన శైలీ అవధులు లేని త్యాగం నిర్విరామ కృషి, అంతులేని వాత్సల్యం పరిపూర్ణమైన వివేకం పోరాటపటిమ విశిష్టమైన ఆయన సేవలు నేటి యువతకు మార్గదర్శకం.తన రచనల ద్వారా ప్రసంగాల ద్వారా మా కాలపు యువతని ప్రభావితం చేసినట్లు దేశంలో ఏ ఇతర నాయకులు చేయలేదు. ఆయన బోధనల నుండి మన దేశ ప్రజలు పూర్వమేన్నడు లేని ఆత్మ విశ్వాసాన్ని, ఆత్మ గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని సమకూర్చుకున్నారు.స్వామీజీ సందేశం మానవునిలో నిద్రాణమై ఉన్న దైవత్వాన్ని మేల్కొల్పి, అపరిమిత శక్తుల్ని జాగృతం చేషింది.ఆయన దివ్యమైన ఆలోచన శక్తి ప్రపంచ దేశాల్లో అన్ని మతాల వారిని ఆయన యొక్క ప్రసంగం ఎంతటి వారినైన అలరించీ ప్రభావితం చేసింధని,అట్లనే ఆయన్ని ఆ రోజుల్లో లైటింగ్ ఆరేటర్ అని పిలిచేవాల్లని, స్వామి వివేకానంద మాటలు గుర్తు చేసుకునీ ఆదర్శంగా తీసుకుంటే యువత శక్తిమంతంగా తయారవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు హన్మగంటి రాజు, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సిరెడ్డి, బండారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ ,వాలీబాల్ పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు ప్రజలకు క్రీడాకారులకు క్రీడాభిమానులకు మిత్ర సేన యూత్ ఆధ్వర్యంలో నిర్ణయించిన వాలీబాల్ కబడ్డీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ సిపిఎం పార్టీ నాయకులు దేశబోయిన నరసింహ ,నాతి కిరణ్ నాతి శ్రీనివాస్, మరియు ఆర్గనైజేషన్స్ సభ్యులు దేశ బోయిన లింగస్వామి రూపాని అజిత్ మరియు తదితరులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ 6వ వార్డ్ అధ్యక్షులు రావుల ముత్యాలు



**చౌటుప్పల్, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని తంగడపల్లిలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ 6వ వార్డ్ అధ్యక్షులు రావుల ముత్యాలు హాజరై మాట్లాడుతూ వివేకానందుడి ఆశయ సాధనకు వారి యొక్క స్ఫూర్తి ప్రతి ఒక్క యువకునికి మార్గదర్శకం కావాలని ప్రస్తుతం సమాజంలో యువకులు మద్యానికి జూదానికి బానిసలుగా మారుతున్నారని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రావుల లింగస్వామి,జట్ట కృష్ణ యాదవ్,గడ్డం రాజరత్నం, చికూరి వెంకటేష్,బొప్పిడి రామ్ రెడ్డి,చిత్రాల గణేష్, కొయ్యడి లింగస్వామి, కేతరాజు మహేష్, బండి వెంకటేష్,డిజిటల్ నాని, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి అరెస్టు ను ఖండించిన బిఆర్ ఎస్ నాయకుడు జిట్ట శేఖర్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ కి చెందిన బిఆర్ ఎస్ నాయకుడు జిట్ట శేఖర్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అరెస్టును ఖండించాడు అనంతరం శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల హింసాత్మక చర్యలను, ప్రజా వ్యతిరేక విధానాలనలపై పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం అక్రమమని జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, చిట్యాల కనకదుర్గ దేవస్థానం మాజీ డైరెక్టర్ జిట్టా శేఖర్ అన్నారు. భువనగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ ను ధ్వంసం చేయటం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం భువనగిరిలో జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి బయలుదేరుతున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు అరెస్టు చేయటం పట్ల అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ వారు ఇలాంటి అరాచకాలకు పాల్పడడం మానుకోవాలని, లేనిచో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని శేఖర్ హెచ్చరించారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.